క్లుప్తంగా

డివిజన్లలో డిప్యూటీ కమిషనర్ పర్యటన



పనులను పరిశీలిస్తున్న డిప్యూటీ కమిషనర్

కోల్‌సిటీ: రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ త్రయంబకేశ్వర్ శుక్రవారం వివిధ డివిజన్లలో పర్యటించారు. ప్రధాన రహదారులపై శానిటేషన్ పనితీరును పరిశీలించారు. కార్మికులకు, సూపర్‌వైజర్లకు పలు సూచనలు చేశారు. చెత్తను రోడ్లపై వేసే వారికి తప్పకుండా జరిమానా విధించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సీజన్ వ్యాధులు ప్రబలకుండా దోమల నివారణకు, నిల్వ ఉన్న నీటిలో ఆయిల్ బాల్స్ వేయాలని, మలాథిన్ స్ప్రే చేయాలని సూచించారు. సూపర్‌వైజర్లు ఆడెపు శ్రీనివాస్, సుగుణాకర్‌రెడ్డి ఉన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



పరిసరాలను పరిశీలిస్తున్న అధికారులు

జూలపల్లి: వర్షాకాలం సీజన్‌లో అంటువ్యాధులు ప్రబలకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని మండల ప్రత్యేకాధికారి రంగారెడ్డి సూచించారు. స్వచ్ఛ శుక్రవారాన్ని పురస్కరించుకొని, మండలంలోని నాగులపల్లెలో పర్యటించారు. ఈ సందర్భంగా నర్సరీని, పరిసరాలను, అంగన్వాడీ సెంటర్, ప్రైమరీ పాఠశాల, గ్రామపంచాయతీలను పరిశీలించారు. హరితహారం మొక్కలు కాపాడాలని సూచించారు. నీరు నిల్వ లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎంపీడీవో వేణుగోపాలరావు, సర్పంచ్ వీరయ్య, ఎంపీవో కిరణ్, అంగన్‌వాడీ టీచర్, కార్యదర్శి ఉన్నారు.

మోరంచపల్లి బాధితులకు ఆర్థికసాయం



సాయం అందిస్తున్న సంఘం నాయకులు

మంథని: వరదల్లో నష్టపోయిన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మోరంచ వరద బాధితులకు మంథని రెడ్డి సేవా సంక్షేమ సంఘం చేయూత అందించారు. మోరంచపల్లిలో శుక్రవారం 51 రెడ్డి కుటుంబాలకు రూ.3వేల చొప్పున ఆర్థిక సాయం అందించారు. సంఘం అధ్యక్షుడు మందల సత్యనారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ రవీందర్‌రెడ్డి, నాయకులు ప్రకాష్‌రెడ్డి, రాజిరెడ్డి, చంద్రుపట్ల సత్యనారాయణరెడ్డి, లంబు ప్రభాకర్, భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు తిరుపతిరెడ్డి ఉన్నారు.

బీఎస్పీలో చేరిక



పార్టీలోకి ఆహ్వానిస్తున్న దాసరి ఉష

ఎలిగేడు: మండలంలోని రాములపల్లికి చెందిన 50మందికి పైగా శుక్రవారం బీఎస్పీ పార్టీలో చేరారు. వారికి పార్టీ పెద్దపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి దాసరి ఉష కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిచారు. ఉష మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో పెద్దపల్లిలో బీఎస్పీ జెండా ఎగురవేస్తామని, ప్రజలు బీఎస్పీ వైపు ఉన్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు తోట వెంకటేశ్, నియోజకవర్గ కోశాధికారి ఎండీ.రియాజ్, ఎలిగేడు మండల అధ్యక్షుడు మారం సతీశ్‌యాదవ్, సుల్తానాబాద్ మండల కోశాధికారి చంద్రశేఖర్, అనిల్‌కుమార్, రజనీకాంత్, నరేశ్ పాల్గొన్నారు.

పేద విద్యార్థినికి సైకిల్ అందజేత



పెద్దపల్లిరూరల్: పట్టణంలోని శాంతినగర్‌కు చెందిన పేద విద్యార్థిని స్నేహకు శుక్రవారం లయన్స్‌క్లబ్ సభ్యుడు బెల్లంకొండ జైపాల్‌రెడ్డి సైకిల్ అందజేశారు. ఇంటి నుంచి 2 కిలోమీటర్ల దూరంలో ప్రభుత్వ గర్ల్స్ హైస్కూల్‌కు వెళ్లేందుకు విద్యార్థి పడుతున్న ఇబ్బందులను తెలుసుకుని సైకిల్ కొనిచ్చారు. పెద్దపల్లి లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు సాదుల వెంకటేశ్వర్లు, బండ బాబురావు, అశోక్ కుమార్, రేకులపల్లి శశాంక, సత్యనారాయణ, మట్ట రాంరెడ్డి, నరసింహస్వామి, కరుణాకర్, తిరుపతి, కుమారస్వామి, నరేందర్ పాల్గొన్నారు.

ఖరీఫ్‌కు సాగునీరు అందేనా?





మరమ్మతు కోసం తవ్విన కాలువ

- సీజన్ ప్రారంభ సమయంలో కాలువ నిర్మాణ పనులు
- నత్తనడకన సాగుతున్న వైనం
- సాగునీటి కోసం ఎదురుచూస్తున్న ఎల్కలపల్లి రైతులు
- 800 ఎకరాలకు కాలువనీరే ఆధారం

ఫెర్టిలైజర్‌సిటీ: జిల్లావ్యాప్తంగా ఖరీఫ్ సీజన్ వరినాట్లు ప్రారంభమయ్యాయి. అయితే అధికారుల నిర్లక్ష్యానికి 800 ఎకరాలు భూమి వరిసాగుకు దూరంగా ఉన్నాయి. పాలకుర్తి మండలం ఎల్కలపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని చింతలచెరువు కింద తూముల నిర్మాణానికి రూ.24 లక్షల నిధులు మంజూరయ్యాయి. దీంతో ఇరిగేషన్ అధికారులు మే 22న చింతల చెరువు కింద కాలువను మరమ్మతు చేసేందుకు భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభ సమయంలో అధికారులు పనులు ప్రారంభించడంతో వరినాట్లు వేసేందుకు రైతులకు నీరు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పాత కాలువలను అధికారులు జేసీబీతో ధ్వంసం చేశారు. చింతల చెరువు కింద సుమారు 800 ఎకరాల భూమికి కాలువనీరే ఆధారం. కాలువ నిర్మాణ పనులు నత్తనడకన సాగడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. కాలువ నిర్మాణం పూర్తి కాకపోతే సుమారు 800 ఎకరాలు ఎండిపోయే దుస్థితి నెలకొంటుంది.

అధికారుల నిర్లక్ష్యంతోనే సాగుకు దూరం..

ఖరీఫ్ సీజన్ ప్రారంభ సమయంలోనే అధికారులు కాలువ నిర్మాణ పనులు చేపట్టడంతో నీరు లేక ఇబ్బంది పడాల్సి వస్తోందని రైతులు వాపోతున్నారు. సదరు గుత్తేదారు నిర్మాణ పనులను నత్తనడకన చేయడంతో వరినాట్లు మరింత ఆలస్యం అయ్యేలా ఉన్నాయి. చింతల చెరువు కింద నూతనంగా నిర్మించే కాలువలో కొంత పూర్తిగా ధ్వంసం కాగా మరికొంత భాగం పాక్షికంగా ధ్వంసమైంది. అధికారుల అత్యుత్సాహంతో నీరు ప్రవహించే కాలువను సైతం ధ్వంసం చేసి నూతన కాలువ నిర్మించేందుకు జేసీబీతో తవ్వారు. దీంతో రైతులకు నీరు ప్రవహించే కాలువ పూర్తిగా ధ్వంసమైంది. ఖరీఫ్ సీజన్ వరినాటు వేసే సమయం కావడంతో వరినారు మడులు వేసి 30 రోజులైనా కాలువ నిర్మాణ పనులు పూర్తికాకపోవడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. ఇది ఇలాగే కొనసాగితే చివరి ఆయకట్టుకు నీరు అందక రైతులు ఆర్థికంగా నష్టపోయే అవకాశం ఉందని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పనులు త్వరగా పూర్తి చేయాలి



చింతలచెరువు కాలువ నీటిపైనే ఆధారపడి 3 ఎకరాల పొలాన్ని సాగు చేస్తున్నాను. కాలువ మరమ్మతు కోసం అధికారులు నీరు వచ్చే కాలువను ధ్వంసం చేసి మూడు నెలలు గడిచినా నిర్మాణ పనులు పూర్తి కాలేదు. దీంతో పొలం వరినారు పోసి 30 రోజులు గడిచినా సాగు చేయడం కష్టంగా మారింది. అధికారులు స్పందించి కాలువ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి.

– మోతుకు శ్రీనివాస్, రైతు, ఎల్కలపల్లి

రైతులకు సమాచారం ఇవ్వలేదు



చింతల చెరువు కింద నేను నాలుగు ఎకరాల పొలాన్ని కౌలుకు చేస్తున్నాను. అధికారులు ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా కాలువను ధ్వంసం చేయడంతో నాటు వేసేందుకు నీరు లేక ఇబ్బంది పడాల్సి వస్తోంది. సమాచారం ఇచ్చి ఉంటే నారు పోయకుండా ఉండేవాళ్లం. ఇప్పటికైనా అధికారులు త్వరితగతిన కాలువ నిర్మాణ పనులు చేపట్టి రైతులను ఆదుకోవాలి.

– పల్లె ప్రసాద్, కౌలు రైతు, ఎల్కలపల్లి

‘మహాపడావ్’ను బలోపేతం చేయాలి



మాట్లాడుతున్న నాయకులు

కోల్‌సిటీ: దేశవ్యాప్తంగా 9, 10వ తేదీన జరగనున్న క్విట్ ఇండియా ఉద్యమాన్ని మహాపడావ్ (మహాధర్నా)ను అసంఘటిత రంగ కార్మికులు బలోపేతం చేయాలని టీఎన్‌టీయూసీ పెద్దపల్లి నియోజకవర్గ అధ్యక్షుడు సల్ల రవీందర్, సీనియర్ నాయకుడు కోటగిరి పాపయ్య కోరారు. దేశవ్యాప్తంగా జరిగే క్విట్ ఇంటియా ఉద్యమానికి అసంఘటిత కార్మికులు అధిక సంఖ్యలో హాజరు కావాలన్నారు. నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, అందరికీ పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఐదు జీవోలను ఇంప్లిమెంటేషన్ చేయాలని, రైతులకు కనీస మద్దతు ధర కల్పించాలని, కాంట్రాక్టు విధానాన్ని రద్దు చేసి పర్మినెంట్ చేయాలని, గ్రామ పంచాయతీ కార్మికుల వేతనాలను తదితర డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

అంతర్గాం మండలానికి వైకుంఠరథాలు కేటాయించాలి



వినతిపత్రం ఇస్తున్న బీఎస్పీ ప్రతినిధులు

రామగుండం: అంతర్గాం మండలానికి ప్రభుత్వ ఆధ్వర్యంలో సేవలు అందించేందుకు వైకుంఠ రథాలు ఏర్పాటు చేయాలని కోరుతూ శుక్రవారం బీఎస్పీ ఆధ్వర్యంలో ఎంపీడీవో యాదగిరికి వినతిపత్రం అందజేశారు. బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి గోలివాడ ప్రసన్నకుమార్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు చెందిన వారు చనిపోతే మృతదేహాన్ని అద్దె వాహనాల్లో శ్మశానవాటికకు తరలించేందుకు ఆర్థికభారం పడుతోందన్నారు. రామగుండం కార్పొరేషన్‌కు మూడు ప్రభుత్వ వైకుంఠ రథాలు ఉన్నప్పటికీ అంతర్గాం మండలానికి లేకపోవడం బాధాకరమన్నారు. దీనిపై ప్రభుత్వం స్పందించి రెండు వైకుంఠ రథాలను కేటాయించాలని వినతిపత్రంలో కోరామన్నారు. బీఎస్పీ ప్రతినిధులు చిలుక రామ్మూర్తి, కాంపెల్లి శంకర్, రావుల సాగర్, గద్దల ఎల్లయ్య, కాసర్ల మల్లయ్య, ఉప్పులేటి మల్లేశ్, కాంపెల్లి ఆనంద్, కొండపాక కరుణాకర్, హన్మంతు, లావుడ్య చందునాయక్, హన్మంతు పాల్గొన్నారు.

యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడిగా శివ



నియామక పత్రం అందిస్తున్న మక్కాన్‌సింగ్

గోదావరిఖని: యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడిగా కుడిదల శివను నియమించారు. ఈమేరకు శుక్రవారం నియామక పత్రాన్ని డీసీసీ అధ్యక్షుడు ఎంఎస్ రాజ్‌ఠాగూర్ అందించారు. ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, కార్పొరేటర్ ముస్తఫా ఉన్నారు.

సంక్షిప్త వార్తలు

✦ తహసీల్దార్‌కు సన్మానం

పాలకుర్తి: పాలకుర్తి తహసీల్దార్‌గా ఉద్యోగ బాధ్యతలు స్వీకరించిన జ్యోతిని శుక్రవారం కాంగ్రెస్ మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీ సీనియర్ నాయకులు, జీడీనగర్ సర్పంచ్ సూర సమ్మయ్య తహసీల్దార్‌ను సన్మానించారు. కేశోరాం కంపెనీ కాంట్రాక్ట్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కాల్వ అంజయ్య, నాయకులు తలారీ శంకర్, ఎరుకల సాగర్, రావుల నారాయణ, శిలగాని రాజేశం, పోషమల్లు పాల్గొన్నారు.

✦ ఎలక్ట్రానిక్ ఓటింగ్‌పై అవగాహనకు మొబైల్ వ్యాన్

మంథని: మంథని నియోజకవర్గ ఓటర్లకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్‌పై అవగాహన కల్పించేందుకు మొబైల్ వ్యాన్ ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ రాజయ్య తెలిపారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్‌తో పాటు వీవీప్యాట్ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. మొబైల్ వ్యాన్ నియోజకవర్గంలోని పది మండలాల్లో తిరుగుతుందన్నారు.

✦ గాలికుంటు నివారణ టీకా వేయించాలి

ఎలిగేడు: వర్షాకాలం సీజన్‌లో పశువులకు గాలికుంటు నివారణ టీకా వేయిచాలని మండల పశువైద్యాధికారి ఝాన్సీ అన్నారు. పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఎలిగేడు మండలం లాలపల్లిలో పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేశారు.

✦ పేదలకు చీరలు పంపిణీ

సుల్తానాబాద్: సుల్తానాబాద్ మండల కేంద్రంలో గురువారం కోఆప్షన్ సభ్యుడు కీ.శే గొట్టం మల్లయ్య జయంతి నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. ఎంపీపీ పొన్నమనేని బాలాజీరావు, మున్సిపల్ చైర్పర్సన్ ముత్యం సునీత, సింగిల్‌విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్ బిరుదు సమతకృష్ణ, మాజీ జెడ్పీటీసీ ఐల రమేశ్, ట్రినిటి విద్యాసంస్థల చైర్మన్ ప్రశాంత్‌రెడ్డి, కౌన్సిలర్లు పారుపల్లి జ్ఞానేశ్వరి, గుణపతి, కూకట్ల గోపాల్‌యాదవ్, అనుమాల అరుణబాపురావు, పసిడ్ల మమతసంపత్, గుర్రాల శ్రీనివాస్, మమ్మద్ నిసాద్ రఫీక్, రైతుసమన్వయసమితి మండల అధ్యక్షుడు బోయిని రాజమల్లయ్య, తుమ్మ రాజ్‌కుమార్, ఆరపల్లి సర్వేశ్, వాహిద్, రఫీక్ పాల్గొన్నారు.

✦ సీసీరోడ్డు పనులు ప్రారంభం

కమాన్‌పూర్: మండలంలోని గుండారం గ్రామంలో రూ.4లక్షల డీఎంఎఫ్‌టీ నిధులతో ఏర్పాటు చేస్తున్న సీసీరోడ్డు పనులను శుక్రవారం ఎంపీపీ రాసకొండ లక్ష్మి ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆకుల ఓదెలు, ఉపసర్పంచ్ రాసకొండ చంద్రమౌళి, వార్డు సభ్యులు దండె కిషన్ పాల్గొన్నారు.

✦ పంచాయతీ భవనానికి భూమిపూజ

ధర్మారం: మండలంలోని బొట్లవనపర్తి గ్రామంలో పంచాయతీ నూతన భవన నిర్మాణానికి శుక్రవారం సర్పంచ్ రెడపాక ప్రమీల భూమిపూజ చేసి పనులను ప్రారంభిచారు. ఉపసర్పంచ్ మోటపలుకుల సత్యనారాయణ, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

✦ వైద్యసిబ్బంది నిరసన

కోల్‌సిటీ: గోదావరిఖని అడ్డగుంటపల్లిలోని పట్టణ ఆరోగ్య కేంద్రం ఎదుట శుక్రవారం వైద్యసిబ్బంది నిరసన తెలిపారు. ఎన్‌హెచ్‌ఎం ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ కమిటీ ఏఎన్ఎంల అక్రమ అరెస్టులను ఖండించారు. తమను రెగ్యులర్ చేసి, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఎన్‌హెచ్‌ఎం జిల్లా ఉద్యోగుల జేఏసీ సురేశ్‌నాయక్, అంజి, సురేశ్, శ్రీనివాస్, కుమార్, జీనత్, ప్రకాష్, రాజేందర్ ఉన్నారు.

లోక్‌సభలో బీఆర్‌ఎస్ ఎంపీల నిరసన



నిరసన వ్యక్తం చేస్తున్న ఎంపీ వెంకటేశ్‌నేత

పెద్దపల్లిరూరల్: మణిపూర్‌లో జరుగుతున్న అల్లర్లపై పార్లమెంట్‌లో చర్చ జరపాలంటూ పెద్దపల్లి ఎంపీ వెంకటేశ్‌నేత తోపాటు బీఆర్‌ఎస్ ఎంపీలు శుక్రవారం లోక్‌సభలో నిరసన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీరుకు నిరసనగా పార్లమెంట్ ఆవరణలోని గాంధీ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేసినట్లు వెంకటేశ్‌నేత తెలిపారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన



పోలింగ్ సెంటర్‌ను పరిశీలిస్తున్న తహసీల్దార్

ఓదెల: మండలంలోని ఓదెల, కొమిర గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ యాకన్న శుక్రవారం పరిశీలించారు. రానున్న ఎన్నికల దృష్ట్యా మండలంలోని ఆయా గ్రామాల్లోని సెంటర్లలో సౌకర్యాల గురించి ఆరా తీశారు. ఆయన వెంట ఆర్ఐ బండ రాజేందర్, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

గర్భిణులకు సీమంతం



సీమంతం చేస్తున్న క్లబ్ అధ్యక్షురాలు లక్ష్మీవాణి

కోల్‌సిటీ: ప్రపంచ బ్రెస్ట్ ఫీడింగ్ వీక్ వేడుకల్లో భాగంగా శుక్రవారం గోదావరిఖనిలోని కళ్యాణ్‌నగర్‌లో మగువ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతం చేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షురాలు డాక్టర్ లక్ష్మీవాణి, ప్రతినిధులు కళావతి తదితరులు హాజరయ్యారు.

బాధ్యతలు స్వీకరణ

సుల్తానాబాద్: సుల్తానాబాద్ తహసీల్దార్‌గా అంబటి రజిత తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.

అందరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి



అవగాహన కల్పిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

ఎలిగేడు: వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున గ్రామాల్లోని ప్రజలు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని ఎంపీడీవో శ్రీనివాసమూర్తి అన్నారు. స్వచ్ఛ శుక్రవారంలో భాగంగా ధూళికట్టతోపాటు పలు గ్రామాల్లో ఎంపీడీవో పర్యటించారు. పారిశుధ్య కార్మికులు సమ్మెలో ఉన్నందును గ్రామాల్లో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ధూళికట్టలో హరితహారంలో నాటిన మొక్కలను పరిశీలించారు. మూడు అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు. సర్పంచ్ గొల్లె కావేరి, డాక్టర్ శ్రావణి ఉన్నారు.

తాగునీరు కలుషితం



ఫెర్టిలైజర్‌సిటీ: రామగుండం కార్పొరేషన్ 39వ డివిజన్ ప్రగతినగర్‌లో రామగుండం కార్పొరేషన్ ఆధ్వర్యంలో మిషన్ భగీరథ నీరు శుక్రవారం కలుషితంగా రావడంతో కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేశారు. కార్పొరేషన్ ద్వారా నీటిని శుద్ధి చేసి మంచినీటిని అందించాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో కార్పొరేషన్ పరిధిలోని పలు కాలనీలకు మురుగునీరు వచ్చాయి. అధికారులు స్పందించి స్వచ్ఛమైన తాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు.

బీజేపీ సోషల్ మీడియా వారియర్స్‌కు శిక్షణ



మాట్లాడుతున్న సోమారపు సత్యనారాయణ

ఫెర్టిలైజర్‌సిటీ: బీజేపీ రామగుండం నియోజకవర్గానికి చెందిన మండల నాయకులు, శక్తి కేంద్రం ఇన్‌చార్జిలు, సోషల్ మీడియా కన్వీనర్లు, బూత్ అధ్యక్షులు, బూత్ వాట్సాప్ వారియర్స్‌కు రామగుండం కార్పొరేషన్ 39వ డివిజన్ గౌతమినగర్‌లో శుక్రవారం సోషల్ మీడియాపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ మాట్లాడుతూ పీఎం నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధి పనులు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఫేస్‌బుక్, ట్విట్టర్, ఇన్‌స్టాగామ్, వాట్సాప్ ద్వారా ప్రజలందరికీ తెలియజేయాలని సూచించారు. ప్రతి ఒక్కరికీ సోషల్ మీడియాపై అవగాహన ఉండాలన్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర జాయింట్ కన్వీనర్ రాహుల్, మహేందర్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కార్యవర్గ సభ్యురాలు సోమారపు లావణ్య, మల్లికార్జున్, పిడుగు కృష్ణ, భీమవరపు సంపత్‌కుమార్, నరేందర్, దుబాసి లలిత, మల్లేశ్, మాడ నారాయణరెడ్డి పాల్గొన్నారు.

ఐసీడీఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు



గర్భిణులకు సీమంతం చేస్తున్న ఎంపీపీ లక్ష్మి

కమాన్‌పూర్: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ముందుగా గర్భిణులకు సీమంతం చేశారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి రహూఫ్‌ఖాన్, ఎంపీపీ రాసకొండ లక్ష్మి పాల్గొన్నారు. సీడీపీవో పద్మశ్రీ, సర్పంచ్ నీలం సరిత, ఎంపీడీవో విజయ్‌కుమార్, ఎంపీవో శేషయ్యసూరి, కేవీకే శాస్త్రవేత్త నవ్య తదితరులు పాల్గొన్నారు.

జూలపల్లిలో..

జూలపల్లి: చిన్నారులను వ్యాధుల నుంచి రక్షించాలంటే తల్లిపాలే ముఖ్యమని మండల వైద్యాధికారి సంపత్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రం క్లస్టర్–2లో 5అంగన్వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. గర్భిణులకు సీమంతం, చిన్నారులకు అన్నప్రాసన చేశారు. హెచ్‌వీ వసంత, కలీమొద్దీన్, అంగన్వాడీ టీచర్లు శైలజ, ఉమారాణి, అలేఖ్య, సత్యవతి, నర్సమ్మ ఉన్నారు.

ఆయిల్‌పామ్ సాగుతో రెట్టింపు ఆదాయం



అవగాహన కల్పిస్తున్న వ్యవసాయాధికారి

జూలపల్లి: రైతులు అధిక ఆదాయం పొందే ఆయిల్ పామ్ సాగుపై దృష్టిసారించాలని మండల వ్యవసాయాధికారి ప్రత్యూష సూచించారు. మండలంలోని అబ్బాపూర్ క్లస్టర్ రైతువేదికలో ఆయిల్ పామ్ సాగు, రైతు రుణమాఫీపై అన్నదాతలకు అగాహన కల్పించారు. ఆయిల్‌పామ్ సాగుకు ప్రభుత్వం ప్రోత్సాహకాలు ఇస్తోందని, ఒకసారి నాటితే ఏళ్ల తరబడి ఆదాయం పొందే అవకాశం ఉంటుందన్నారు. ఏఈవో శ్రీవాణి, రైతులు ఉన్నారు.

రెండో ఏఎన్ఎంల ముందస్తు అరెస్టు



రామగుండం: పోలీసుల అదుపులో ఏఎన్ఎంలు

ధర్మారం: ధర్మారం మండలంలోని మేడారం పీహెచ్‌సీలో పనిచేస్తున్న రెండో ఏఎన్ఎంలను శుక్రవారం ఉదయం పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. తమ ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేస్తూ అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్నారనే సమాచారంతో పోలీసులు ముందస్తుగా ఏఎన్ఎంలను అరెస్టు చేశారు. కాగా మండలంలో ఏడుగురు రెండో ఏఎన్ఎంలు పనిచేస్తుండగా అందుబాటులో ఉన్న ముగ్గురినీ పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు.

రామగుండం: తమ సమస్యల పరిష్కారానికై సెకండ్ ఏఎన్ఎంలు శుక్రవారం తలపెట్టిన ఛలో అసెంబ్లీ ముట్టడిని పోలీసులు భగ్నం చేశారు. రామగుండం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యసేవలు అందించే సెకండ్ ఏఎన్ఎంలను రామగుండం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

కాల్వశ్రీరాంపూర్: డిమాండ్ల సాధన కోసం శుక్రవారం సెకండ్ ఏఎన్ఎంలు తలపెట్టిన చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్తున్నారనే సమాచారం మేరకు కాల్వశ్రీరాంపూర్ పోలీసులు ఏఎన్ఎంలను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతరం సొంత పూచీకత్తుపై విడిచిపెట్టారు.

జూలపల్లి: మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యసేవలు అందిస్తున్న సెకండ్ ఏఎన్ఎంలను ఎస్సై వెంకటకృష్ణ ఆధ్వర్యంలో పోలీసులు అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

గ్రామాల్లో వసతుల కల్పనే ధ్యేయం



పనులను ప్రారంభిస్తున్న ఎంపీపీ బాలాజీరావు

సుల్తానాబాద్‌రూరల్: గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా పనిచేస్తానని ఎంపీపీ బాలాజీరావు అన్నారు. సుల్తానాబాద్ మండలం దేవునిపల్లి గ్రామంలో మండల పరిషత్ నిధులు రూ.2.58లక్షలతో డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టగా శుక్రవారం ఎంపీపీ ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ కోమలత, ఉపసర్పంచ్ స్వరూప, కార్యదర్శి ఉన్నారు.

పంచాయతీ కార్మికుల వినూత్న నిరసన

కాల్వశ్రీరాంపూర్: మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో పంచాయతీ కార్మికులు శుక్రవారం ఆకులు తింటూ నిరసన తెలిపారు. యూనియన్ అధ్యక్షుడు గట్టయ్య, నాయకులు పాల్గొన్నారు.

ఎలిగేడు: మండల కేంద్రంలో జీపీ ఉద్యోగ, కార్మికులు అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు. జీపీ ఉద్యోగ, కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఇరుగురాల లచ్చయ్య, కార్యదర్శి ఎండీ.ఖాజ, దేవయ్య, మండల అధ్యక్షుడు శ్రీనివాస్ పాల్గొన్నారు.

జూలపల్లి: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట చేపట్టిన పంచాయతీ కార్మికుల దీక్ష శుక్రవారం కొనసాగింది. పంచాయతీ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు వైద్య సంపత్‌కుమార్, కార్మికులు తుమ్మ మధు, భాస్కర్, రాంచంద్రం, బాణయ్య, లక్ష్మి, పురుషోత్తం పాల్గొన్నారు.